# వివేకం

రచన :
" ఫల్గుణ "

ఆలోచనలు రకరకాలుగా దొర్లిపోతున్నాయి.

మనిషిమాత్రం నిశ్చలంగా కూర్చునే ఉన్నాడు. కండ్లు చదివేస్తున్నాయా ఉత్తరాన్ని. భారంగా నిట్టూర్చి ఉత్తరాన్ని మడిచి ముందుకు వంగి టేబిలుపై పెట్టాడు.

తన ఉద్దేశాలు, తన ఆదర్శం, భావిజీవితంలో నలుగురి మధ్య తన సోషలిజం, ముఖ్యంగా తన సౌఖ్యం; అన్నీ కట్టకట్టి ఆ అనంతవిశ్వంలోకి రాకెట్ చేయబడ్డాయి.

తన తోడివారు రాజూ, శారదా సాయంకాలం అయేసరికి బీచిలో ప్రత్యక్షం. మూర్తి లలిత మెయిన్‌రోడ్డుమీద నీటుగా షికార్లు కొడతారు కామేశం, పద్మ సినిమా బాల్కనీలో కనుపిస్తారు. శాస్త్రి, సంధ్యా డాబా మీద చల్లగాలిలో హాయిగా తిరుగుతారు.

తనకుగూడ శుభ్రంగా చదువుకున్న అమ్మాయిని వివాహం చేసుకుని మున్ముందుజీవితం ఆనందదాయకం చేసుకోవాలనే కోరిక బ్రహ్మాండంగా ఉంది ఐతే అది మొగ్గలోనే తుంచివేయబడింది. కాదూ అంటే ఏకధ్వజంగా కనిపించిన పెద్దవాళ్ళందర్నీ ఎదిరించాలి. ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ నాలుగురోజులు కాజుయల్ లీవుపెట్టి సాయంత్రం రాయపూరు జండెక్కాడు.

అనంత నారాయణ కొడుకు సోమసుందరం సకాలంలో రాగానే చాలా సంతోషించాడు.

కాఫిలవగానే అనంతనారాయణ విషయం కదిపాడు. సోమసుందరం మౌనం దాల్చాడు.

వారి కుటుంబ సాంప్రదాయాల దగ్గర నుంచి ఇచ్చిపుచ్చుకునే కట్నకానుకలు మొదలైనవి ఏకధాటిగా చెప్పుకుపోతున్నాడు.

అన్నీవిని ఒక్కటే ఒక్కటి అడిగాడు. 'అమ్మాయి ఎంతవరకూ చదువుకుంది?'

'ఆ చదువుఎవరికి కావాలిరా? చదువుకుని ఉద్యోగాలు చేయాలా ఊళ్లేలాలా? ఏదో ఆడదానికి చాకలిపద్దు వ్రాసుకునే వరకు వస్తైచాలు. మనకి ముఖ్యంగా కావలసింది కుటుంబ సాంప్రదాయం' అన్నాడు ఖచ్చితంగా.

'కావచ్చు, గాని నేనుమాత్రం చదువుకున్న అమ్మాయినే చేసుకుంటాను.'

'పోనిద్దూ ఇంకేం చదువులు. అందుకే అన్నారు "వంటవచ్చిన మొగవాడితోను, చదువుకున్న ఆడదానితోనూ వేగడం కష్టమని, కాగా నువ్వేదో సినిమాలూ షికార్లూ అనుకుంటున్నావు గావాల! నువ్వు పనిచేసే బ్లాక్ డెవలప్ మెంటులో ఏ మారుమూల పల్లెటూరుకో బదిలీకావచ్చు ఈ విశాఖపట్టణంలో ఎన్నాళ్లుంటావ్?'

'అవునండి నాన్నగారూ అందుకే అంటున్నాను. ఇప్పుడు చదువుకున్నను, వచ్చి ఉద్యోగం వెలగబెట్టక్కరలేదు, నేను ఏ పల్లెలో పట్టేస్తే అక్కడ కాస్త శుభ్రంగా ఉండడాని కవకాశం ఉంటుంది. లేకపోతే వాళ్లలాగే గడ్డిగా గడిపేయాలి.'

'చదువు కోనంతమాత్రం చేత శుచి శుభ్రం రాదురా? మరి నేనేం పెద్ద చదువుకున్నాను. మీ అమ్మేం చదువుకుంది. ఇంత కుటుంబాన్ని తీర్చి దిద్దటంలేదూ?'

'వాళ్లదనలే శుద్ధ పల్లెటూరు. కాస్త చదువు సంధ్యలైనా ఉంటేనేగాని శుచి శుభ్రతలుంటాయని ఎలాగ ఎక్స్‌పెక్ట్ చేస్తాం? అంచేత చదువు ముఖ్యంనాన్నా,'

'చదువుకోనీ మాననీ ఈ సంబంధం తప్పటానికి వీలులేదు. నేను మాటిచ్చేసాను.'

'మీరలాగ అనే పద్ధతిలో మరి నన్నిప్పుడెందుకు రమ్మన్నారు? అనవసరంగా నాల్గు రోజులు సెలవుదండగ. ఏకంగా ముహూర్తం పెట్టి ఆతేదీ తెలియపరిస్తే పోయేదిగా,

'గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించిందట. ముందు, చూపులన్నది లాంఛనం. తరువాత నిశ్చయం చేసేసుకోవడమే. మాటన్నతరువాత మాటె. యీ అనంతనారాయణ మాటకి ఈ ప్రాంతం అంత అడ్డూలేదు, తిరుగూలేదు.'

'ఐతే మీ యిష్టం వచ్చినట్టు చేసేసుకోండి నేను మాత్రం సాయంత్రం బండెక్కేస్తున్నాను."

'జాగ్రత్తగా ఆలోచించుకునే మాట్లాడుతున్నావా? అనవసరంగా గెంతితే నా ఆస్తిలో ఒక నయాపైసా కూడా రాదు. ఇదంతా నా స్వార్జితం జ్ఞాపకం తెచ్చుకో.'

'అదంతా మీ యిష్టం.' సర్రు మంటూ ఇద్దరూ విడిపోయారు. ఆ మర్నాడు సుందరం ఆఫీసులో జాయిన్ ఐపోయాడు. అంతే పార్వతీపురం నుంచి ఉత్తరాలు డెడ్‌స్టాప్.

రెండేళ్లుదాటాయి. సుందరానికి ఒక మారుమూల పల్లెకు బదిలీ ఐంది.

తన ట్రాన్స్ఫరు గురించి ఉత్తరమైతే వ్రాశాడు. గాని ఆ వివాహవిషయం ప్రస్తావించేవరకు ఏ పరిస్థితుల్లోను జవాబియ్య నిశ్చయించుకొలేదు అనంతనారాయణగారు. ఇంతకూ ఈ రెండేళ్లు పెళ్లి లేకుండా ఆ అమ్మాయి ఉందోలేక ఆ అమ్మాయికి పెళ్లి ఐయిపోయిందో అతనికి తెలీదు మళ్లీ. తనకి కావలసింది తనమాట, అంతే.

తనకా ఊరంతా క్రొత్తగా ఉంది. అసలే ఉన్నవి నాలుగు కొంపలు, అందులో తనకన్న ముందు వచ్చి ఉంటున్న వాళ్లు ఉన్నయిళ్లు ఆక్రమించేరు, ఇంటికోసం నానా యిబ్బందీ పడుతున్నాడు. అందాకా అని చెప్పిపాపం అర్గనైజరు మీనాక్షి తను ఉండే ఇంటి వరండాలో ఉండమని కనికరించింది. ఆ వరండాకి రెండుపాత తడకలు అడ్డుకట్టి నివాసం స్థాపించుకున్నాడు, తలుపేల చాపగుడిసెకు' అన్నట్టుగా ఉంది.

మీనాక్షి వాళ్ల నాయనమ్మతో ఆయింట్లో ఉంటోంది. అది ఇల్లన్నపేరేగాని ఈ వరండాకేమీ తీసిపోదు.

ఊరికిద్దరూ క్రొత్తవారే. ఒకే ఇంట్లో ఉండడం వల్ల ఇద్దరూ కాస్త సన్నిహితులౌతూ వచ్చారు. మీనాక్షి పెద్ద చదువుకున్నది కాకయినా, ఆమెలోని శుభ్రతకు సుందరం ఆశ్చర్యపోయేవాడు. ఆమె చేతిపనులు ఊరిలోని బాలికలకు ఆమె టీచింగ్ పద్ధతి అవకాశం ఉన్నప్పుడల్లా వింతగా చూస్తుండేవాడు. తన యింటితో పాటు సుందరం యిల్లుగూడ నీటుగా ఉంచేది మీనాక్షి.

ఆనాడు బుధవారం, మీనాక్షి ప్రక్క గ్రామం విజిట్‌కు వెళ్లి వస్తూంది. వెనకనే

సుందరం సైకిల్ మీద వస్తున్నాడు. మీనాక్షిని చూచి దిగాడు. అక్కడి నుండి ఇద్దరూ తమ తమ స్వంత విషయాల్లోకి దిగిపోయారు.

ఆనాడు అనుకొకుండా కలిసి వచ్చిన అవకాశంతో తన హృదయంలోని భావాన్ని ఆమెకు తెలియపర్చాడు. చదువు ఉన్నా మానినా శుచి శుభ్రత తనని ఆకర్షించాయని ఆమెకు తెలియపర్చాడు.

ఆమె సిగ్గుతో తన అంగీకారాన్ని తెలియపర్చింది. ఆమె ఏనాడో ఆకర్షింప బడినట్టు, హృదయం విప్పిచెప్పింది.

మరునాడు మీనాక్షి సుందరముల నుండి రెండుత్తరములు వారివారి తలిదండ్రులకు పోష్టు చేయబడ్డాయి. ఐదవరోజున తెల్లవారుఝామున మీనాక్షి తండ్రి ఫైర్ బ్రాండులా దిగాడు. కూతురును ఇష్టంవచ్చినట్లు తిట్టడం ప్రారంభించాడు. ఆమె చెప్పినదేమి వినదల్చుకొలేదు. ఉద్యోగం వెలగబెడ్తానని చెప్పి ఊరుకాని ఊరువచ్చి ఎన్నాళ్లైంది? ఇంతలో ఈ పెళ్లి అంటే ఈమె వరాన్వేషణ కొనరమే ఈ స్కీముచేసిందని అతని ఉద్దేశం అంటే! తాను దద్దమ్మ. అపాటి సంబంధాలు తానుతేలేదు. ఐతే తాను చూసినవి నాలు గైదు తప్పిపోయాయి. అది యదార్ధమే. అందుకని అమే స్వయంగా బయల్దేరి తన ప్రతాపం చూపించదల్చుకుందని నలుగురూ అంటుంటే అసలే తనకు కారం ముద్దవంటికి పూసినట్టుగా ఉంది. తక్షణం ఆమె ఉద్యోగం మానేసి తనతో వచ్చేయాలి. లేదా దాని ఖర్మానికి దాన్నివదిలేసి వాళ్లమ్మను తీసుకుని తాను బండెక్కేస్తాడు.

ఆవాతావరణాన్ని తట్టుకొలేక స్త్రీగా తాను చేయగలిగిన ఫైనల్ ఏక్షన్ ఏడుపులంకించుకుంది. ఆనాయనమ్మకి ఈ పరిస్థితిలో చేయగలిగిందేమీ కన్పించలేదు. అంతవరకూ వింటున్న సుందరం విధిలేక రంగ మధ్యంలోకి రావలసి వచ్చింది. తానుకూడా చెప్పి చూచేడు. కాని లాభం లేకపోయింది. ఇక మిగిలినది మీనాక్షి మీద ఆధారపడి ఉంది. వెళ్తే తండ్రితో వెళ్లిపోవడం. లేదా ఏకంగా ఉండిపోవడం. అసందిగ్ధంలో ఆమె సుందరంవైపు జూసింది. సుందరం ఆమె వైపు జూసేడు. 'నేను మాత్రం రాను నాన్నా.'

'అ....రావ్లా....అంతవరకూ వచ్చావన్న మాట. వెధవముండా....' గభాలునలేచి కొట్టడానికి వెళ్లేడు. సుందరం అడ్డువచ్చాడు. మీనాక్షి సుందరం వెనక్కు వచ్చేసింది.

'అది నాకూతురు. నా యిష్టం. నువ్వెవరోయ్ మధ్యని? అవతలికి పోకుండా!

"కావచ్చు. ఇప్పటివరకు. ఇక నుంచి ఆమె నాకు కాబోయే భార్య మీరనవసరంగా జోక్యం కల్గించుకోవద్దు."

"ఓహెూ....నీకామె భార్యా. నువ్వామె భర్తవా? ఇద్దరూ గంగలో దిగండి" అంటూ ఎకాఎకీని సామానుతో సహా తన తల్లిని తీసుకుని వచ్చిన బండిమీదే బయల్దేరేశేడు.

అసలే పల్లెటూరు. బాగా తెల్లవారి ఒక అరగంటయే సరికల్లా ఊరంతా గొప్పుమంది. పెద్దవాళ్లంతా ముక్కులమీద వేళ్లేసుకున్నారు. అందులో ప్రస్తుతం ఆ యిద్దరూ అయింటిలో ఏకాంతగా ఉంటున్నారు.

"కాలిన పుండుమీద ఖారం' అన్నట్లు పదిగంటల కల్లా అనంతనారాయణ దగ్గర నుంచి వచ్చి పడింది ఉత్తరం ఆటంబాంబు లాగ. దానిలో ఉన్న ఆఖరు ఆశగూడ గాలిలో ఎగిరి పోయింది. అదే కడసారి హెచ్చరిక అని, సుందరం పెళ్లి అన్నది, తాను నిర్ణయించిన పిల్లతోనే జరిగి తీరాలి. తనమాట చెల్లితీరాలి, దీనికెవరూ ఎదురు చెప్పరాదు, కానినాడు అక్కడితో సంబంధ బాంధవ్యములు సరి; అసలు ఈ ఉత్తరానికి జవాబు ఇవ్వనక్కరలేదు. అస్తి పాస్తుల ప్రసక్తేలేదు. అదీ ఆ ఉత్తరం తాలూకు సారాంశము.

ఉన్న ఆశలన్నీ ఉడికిపోగానే నిరామయంగా గోడకి చేరబడి ఏడుస్తూ కూర్చుంది మీనాక్షి. ఆమెకు ఏమి చేయాలీ అన్నది బోధపడలేదు. అసలు ఎందుకేడుస్తున్నదో గూడా తెలిసినట్టులేదు అలా ఉందామె స్థితి.

ఇంక సుందరం మహావిచారంగా కూర్చుని, కూర్చున్న వాడమాంతంగా స్రుమని లేస్తున్నాడు. ఉండుండి కేకలు గూడవేస్తున్నాడు. ఏమిటో జరిగిపోయిందని ఓదార్పడానికన్న సుహృద్భావంతో చేరినట్టు చేరిన వారి గుసగుసలు ఘోరాతి ఘోరంగా ఉన్నాయి. ఈ నానారకాల వాతావరణానికి మీనాక్షి ఇంచుమించు పిచ్చెత్తినట్టయిపోయింది.

ఒక పెద్దమనిషి కలుగజేసుకుని వారిక ముందేమి జేస్తారని యోగక్షేమ విచారణ గూడ ప్రారంభించాడు. ఇంక అభాండాలు వేయడానికి సిద్ధమన్న మాట.

ఉండుండి హఠాత్తుగా సుందరం మీనాక్షిని బయల్దేరించాడు. ఎక్కడికని కూడ అడుగకుండా మీనాక్షి బయల్దేరింది.' సిరికిం జెప్పడు....' అన్నట్టుగా పోతున్నాడు.

కనుచూపు దూరం వరకు వారిని ఊరి వారందరూ చూస్తూనే ఉన్నారు. అతరువాత ఎవరికి తోచినట్లు వారు రిమార్కులు పాసు చేసేసుకున్నారు. 'కాలం ఇంత గడ్డుబారి పోయిందని' ముసలివాళ్లు. 'ఇది ఊరా ఆడివా? ఊరి మధ్యలో ఏమిటీ ఘెరం' అంటూ కొంత మంది. 'పెళ్లీ పెటాకులూ మానేసి ఆడాళ్లు ఉద్యోగాలు చేస్తే ఇలానే ఉంటుందని' ఇంకొంత మంది, ఇలాగ్గా సాగిపోతోంది.

సాయంకాలం చీకటి పడే నమయానికి సుందరం, మీనాక్షి ఊరిలో అడుగుపెట్టారు. వారిని చూసి చూడడంతోనే ఎక్కడి వాళ్లక్కడే స్థంభించి పోతున్నారు. ఊరు ఊరంతా తిరునాళ్ల ప్రాయంగా తయారైంది. ఎవరికి వారికే అంతులేని ఆశ్చర్యం.

సుందరం మీనాక్షి చేయిపట్టుకుని ఊరి మధ్యగా నడచి పోతున్నాడు. ఈ జనం ప్రక్క కన్నెత్తి గూడ చూడలేదు. మీనాక్షి మౌనంగా సిగ్గుతో తలదించుకుని అనుసరిస్తుంది. వారిరువురు పూలదండలు వేసుకున్నారు. నూతన వధూవరులు. మీనాక్షి మెడలో మంగళ సూత్రం మెరుస్తూంది. నానారకాలుగా మాట్లాడిన వాళ్లందరూ మాటలు మరచి పోయారు. పట్నంపోయి ఇద్దరూ రిజెస్టర్ మారేజి చేసేసుకుని పూర్తి అలంకరణలతో దిగిపోయారు. ఆ ఊపులోనే గృహప్రవేశం గావించేసారు, అక్కడితోగాని ఆ ఊరిలో లేచిన హడావుడి అగ్నిప్రవేశం ఐండి గాదు.

కాలచక్రం దొర్లిపోతోంది. ఇప్పుడు వారిద్దరూ హాయిగా ఎవరి పనులు వారు

చేసుకుపోతున్నారు. రెండు చేతూలా నంపాదన మూడు పువ్వులారు కాయలుగా ఉంది.

ఇప్పుడు మీనాక్షి నిండు చూలాలు. తన ఉద్యోగానికి సెలవు పెట్టింది. అడపాదడపా వస్తున్న మీనాక్షి సుస్తీలకి సుందరం డబ్బు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెడుతున్నాడు.

నెలలు నిండుతున్న కొలదీ డాక్టర్ల రాకపోకలు ఎక్కువౌతున్నాయి. సుఖదినాలను ఒంటరిగా గడిపేయవచ్చు. గాని కష్ట సమయాల్లో బంధు ఆదరణ అవుసరం. అది మాత్రమే లేకుండా పోయింది వారికి. వారిద్దరికిద్దరే బంధువులు. మీనాక్షి మంచం విడచి కాలు క్రిందని పెట్టటంలేదు. వారికి ఇంకొక అడదక్షతలేదు. అన్నిటికి సుందరం పగలూ రాత్రీ అవస్థపడుతున్నాడు. వారం రోజులయేనరికి మీనాక్షి కొలుకుంది. సుందరం స్థిమిత పడ్డాడు. అహాయి నాలుగు రోజులు కూడా లేకుండా పోయింది. వళ్లు తెలియని జ్వరంలో సుందరం కళ్లువిప్పలేదు.

మీనాక్షి సుస్తీలో తాను పడ్డవిపరీతపు అలనటలో ఇలా ముంచుకొచ్చింది. అనలే నిండు చూలాలు. అందులో అనారోగ్యం ఇంకా పూర్తిగా కోలుకోలేదు. భర్తస్థితి రోజు రోజుకీ దిగజారిపోతోంది. ఆ పరిస్థితిని తట్టుకునే చాక చక్యంగాని అనుభవంగాని వారిద్దరికీ చాలదు. ఆమె ధైర్యంచేసి ఈ విషయం కన్నవారికీ, అత్తవారికీ తెలియబర్చి సహాయం అర్థించింది. కాని రెండు వైపులా మౌనం. ఆమె ఆఖరుగా తెగించింది. కష్టదశలో కన్నవారింటికి చేరడం క్షేమకరం గాదు. మీనాక్షి అత్తవారింటికే వెళ్లడానికి నిశ్చయించుకుంది. అక్కడ ఆఫీసరు కాళ్లావేళ్లా పడి వారి జీపుని సంపాదించి భర్తతో బయల్దేరింది. దారిలో జీపుకుదుపుకు కాస్త తెలివి వచ్చి సుందరం గాభరా పడ్డాడు. వెంటనే సంగతి సందర్భాలు బోధపర్చి మరి అంత కన్నా గత్యంతరం లేదని చెప్పింది.

జీపు సుందరం ఇంటి ముందాగింది. మీనాక్షి సాయంతో సుందరం లోపలికి వెళ్లి ఒక కుర్చిలో చేరబడ్డాడు.

డ్రైవరు సాయంతో సామాన్లు దించుతోంది మీనాక్షి. జీపుశబ్దంవిని ఏమిటో చూద్దామని అనంతనారాయణ లోపలినుండి వచ్చాడు. దుప్పటి కప్పుకున్న కొడుకు సుందరాన్ని చూచారు. బయట బహుశా వీడిపెళ్లాం గాబోలు ఆ సిల్కుచీరె అనుకున్నాడు.

అతని కోపం తాళప్రమాణంగా లేచిపోయింది. 'వెధవా ఇప్పుడు మళ్లీ నేను కావలని వచ్చానా? పో....నా యింట్లో నుంచి. మళ్లీ గుమ్మం ఎక్కానొ తాట వచ్చేస్తాను.... ఊ....పో....' అంటూ అడాపెడా పడపడ లాడించేస్తున్నాడు.

ఒకటి....రెండు, మూడు, పది పదిహేను. బాధగా పెద్దమూలుగు మూలిగి తల వేలవేశ్శాడు సుందరం. తృళ్లిపడి లోపలికి వచ్చింది మీనాక్షి. నిప్పులు కక్కుతున్నాడు అనంతనారాయణ.అచేతనంగా పడి ఉన్నాడు సుందరం 'మామయ్యా....మీరేనా....'అంది గాద్గదికంగా.



అశ్చర్యంగా ప్రక్కకి చూసేడు. స్థంభించి పోయాడు. 'పీడు పెళ్లాడింది నిన్నేనా....?'

'అవును....' అంటూ పైటచెంగు నోట్లో కుక్కుకుని గబగబా సుందరం దగ్గరకెళ్లింది.

'డాక్టర్....డాక్టర్....' అంటూ వెర్రి త్తిన వాడిలా వంటిమీద బనీను కూడా లేకుండా రోడ్డుమీద పరిగెత్తడం ప్రారంభించాడు అనంతనారాయణ. ఒకరికి ఇద్దరు డాక్టర్ల యారు సాయంకాలానికి. టెలిగ్రామ్ అందుకుని అందుకోగానే సంగతి సందర్భాలర్థం చేసుకుని తెల్లవారే సరికల్లా అఘ మేఘాల మీద వచ్చి వాలేడు మీనాక్షితండ్రి. మూడు రోజులు గడిచేయి. సుందరానికి తెలివి రాలేదు. అసలే నీరసం. దానిమీద తండ్రి తిరస్కృతి పెద్దషాక్ తగిలించాయి. ఆపైని తండ్రి దెబ్బలు పీకలవరకూ తెచ్చి పెట్టాయి.

మీనాక్షి తండ్రి, అనంతనారాయణ వరండా చేరిఒక మూల అయోమయ స్థితిలో కూర్చున్నారు.

ఆడవాళ్లు మంచం చుట్టూ మతులుపోయి కూర్చున్నారు. మీనాక్షి సుందరం తలను ఒళ్లో పెట్టుకుని తదేకంగా చూస్తూ స్థాణువులా కూర్చుంది. ఆ కూర్చోవడం ఈ మూడు రోజులూ అమె లేవలేదు. తిండి నిద్రాస్నానం పానంధ్యాసే ఆమెకు లేదు. ఆ మెకు సుందరం ముఖం తప్పిస్తే ఇతర ప్రపంచం కనుపించలేదు. సాయంకాలం నాలుగు గంటలైంది. సుందరం కళ్లు విప్పాడు. మీనాక్షి ముఖం కన్పించింది. అలా అలా ఆమె ముఖంలో బ్రహ్మాండమైన తేజస్సు కన్పిస్తూంది. ఆ యింటిలో చలనం శబ్దం కాస్త ప్రారంభించాయి. అమరునాడు ఇంటి వారందరూ కాస్త ఊపిరి పీల్చుకున్నారు గట్టిగా. మీనాక్షి ముఖంలో చిరునవ్వు తొంగి చూస్తోంది.

ఇందులో తప్పు ప్రత్యేకంగా ఏ ఒక్కరిదీ లేదు. అందరూ తప్పు చేసారు.

ఇంతకీ పెద్ద వాళ్లందరూ స్థిరపర్చి. అనవసరంగా తప్పిపోయిందని బాధపడింది వీళ్లిద్దరి గురించే. ఐతే వాళ్లే కాకతాళీయంగా కలిశారు. మొదట్లో సుందరం సరాసరి వెళ్లి ఉంటే సంగతి సందర్భాలు అర్థం ఐఉండేది గాని ఆదిలోనే హంస పాదు వేశేడు.

ఇక మీనాక్షి తండ్రైనా, పెద్దవాడుగా, సుందరం కుటుంబ విపరాలు విచారిస్తే అతనికైనా బోధపడి ఉండేది. గాని నలుగురూ అన్న నానామాటలూ అఘాతంగా అగ్నిరుద్రుడై పోయాడు.

అనంతనారాయణ కొడుకుని చూసిన కోపంలో యుక్తాయుక్త విచక్షణ జ్ఞానం కోల్పోయాడు. ఒక్క నిమషం అగి ఉంటే కొడలు కన్పించి ఉండును. తాను పోల్చుకుని ఉండే వాడు. అనవసరంగా తొందర పడ్డాడు.

ఇక మీనాక్షి అనంతనారాయణని, మనిషిని చూసింది గాని, అతని ఊరు పేరులు వగైరా భోగట్టా అమెకు తెలీదు. దానికొనం అమె ప్రయత్నించలేదు.

ఫలితం ?

ఇన్నాళ్లు బద్ధవైరం. పీకల మీదకు వచ్చిన జబ్బులు. వీటన్నిటి క్రిందా మంచినీళ్ల ప్రాయంగా డబ్బుఖర్చు అన్నిటికీ మించిన మనశ్చాంచల్యం.

'నాటికొక్క దైవంబులేడె ?' అన్నదైవం అంటూ ఉండబట్టి ఈనాటికైనా, ఇన్ని చికాకులుపడి, అవాంతరాలు గడచిన తరువాతనైనా కలుసుకొగలిగారు. కార్య సాధన పట్ల వివేకం అవునరం. అసలు మూలం. అది వివేకంతో కూడిన ప్రారంభం మీదనే ఆధారపడి ఉంటుంది ఫలితం.

★


# కామధేను

ఇది విలువైన మలయాళ మూలికలతో ప్రాచీనాయుర్వేదపద్ధతిని శాస్త్రీయంగా తయారైన గొప్పమందు. వ్యాధిగ్రస్తులె కాక ఎట్టి వ్యాధిలేనివారుకూడా దీనినిసేవిస్తే దేహాన్ని బలపరచి రసాయనంగా పనిచేయును.

దీనిని స్త్రీ పురుషులు నిరభ్యంతరముగా వాడవచ్చును. మందు మంచి రుచిగావుండును. పథ్యములేదు.

వీర్యనష్టం, ఋతుదోషం, నరముల నిస్సత్తువ, సెగరోగం, మూత్రదోషం మొదలయిన వ్యాధులకు ఈ మందు పెట్టింది పేరు. మూత్రముతోపోవు శుక్లమును, మేహదుర్నీరును, మేహవ్యాధిని, మేహదురదను, మూగతీటను, జననేంద్రియ సంబంధమైన రుగ్మతలను, జననేంద్రియం సన్నబడుట, చిక్కిపోవుట, లేపనశక్తి తగ్గివుండుట, మధుమేహం, నిద్రలేమి, ధాతు దృఢీకరణం లేకుండుట, నరముల నిస్సత్తువ మున్నగు వ్యాధులను ఇది తప్పక కుదుర్చును. మేహకాక, మూలకాక, గుండెదడ, వెన్నునొప్పి, దగ్గు, కానము మున్నగు బాధలను నివారణచేయును.

ఆకలిలేమి, మలబద్ధకం, నీరుకుట్టు, నడుమునొప్పి, కాళ్లుచేతులు తీట, తెలుపువ్యాధి, తలత్రిప్పుట, జ్ఞాపకశక్తి తగ్గుట మొదలైన బాధలను నివారించి బలాన్ని, ఆరోగ్యాన్ని, దేహకాంతిని యిచ్చి యెంతో మేలుచేయును. శీఘ్రంగా ముసలితనం రాకుండా చేస్తుంది.

డబ్బి 1-కి రు. 3=0

ధనలక్ష్మి అండ్ కో., ★ సౌకార్‌పేట, మద్రాసు-1.